

క్రొత్త యూనిఫారమ్

ప్రఫుల్ల చంద్ర

పార్కులో జారుడు బల్ల వద్ద చాలా కోలాహలంగావుంది. నిచ్చెన మీదుగా అంత ఎత్తుకు ఎక్కి బల్లమీదుగా జారుతూ భూమ్మీద పడడం ఎంత థ్రిల్! జోరుగా జారడంలోనే వుంది మజా అంతా! ఒక్కొక్కరు విడివిడిగా జారడం కంటే యిద్దరు, ముగ్గురు ఒకరి వెనక ఒకరు జారుతూ - చివరకు ఒకరి మీద ఒకరు పడితే - మజామజా! జారిపడినప్పుడు తల, కాళ్ళూ, చేతులూ ఇసకలో కూరుకుపోతే ఎంత హాయి!

రోజూ సాయంకాలం ఐదు గంటలవేళ స్కూలు నుండి తిన్నగా పార్కుకి వచ్చి కాసేపు ఆడుకొని వెళ్ళిపోతారు ఆ పిల్లలు.

నూనె రాయని కాకిగూడు జుట్టు - మాసిపోయిన చొక్కాలు, మాసికలేసిన లాగులు - పోషణలేని శరీరాలు -

వస్తూనే పుస్తకాలు ఒకప్రక్కనపెట్టి ఆట ప్రారంభిస్తారు వాళ్ళు. ఆ పుస్తకాలు - అట్టలూడి, కొసలు ముడుచుకుపోయి మాసిపోయి వుంటాయి - దీనంగా.

పార్కులో మంచి జాగాలన్నీ ముందు వచ్చిన అదృష్టవంతులు ఆక్రమించుకోగా - జారుడుబల్లకి దగ్గరగా వున్న సిమ్మెంట్ బెంచీ ఒక్కటే - రిటైర్ అయిన నాగభూషణాన్ని ఆహ్వానిస్తూ వుంటుంది.



కొత్త గోడలు లేస్తున్నాయ్

పార్కుకి అటుప్రక్క ఎక్కడో పబ్లిక్ లెట్రిన్ వుంది కాబోలు ఉండి ఉండి గుప్పుగుప్పుమని 'గుబాళిస్తూ' వుంటుంది అందుకే అటువేపు సీట్లు కాళీగా వుంటాయి మురికిలో పుట్టి మురికిలో పెరిగిన ఆ పిల్లలకు ఆ కంపు ఒక సమస్యకాదు రెండు రోజులు అక్కడ కూర్చునేసరికి నాగభూషణానికీ అలవాటైపోయింది! అందుకని మంచి సీట్లకోసం వెదుక్కోవడం మానేసి వేరుగా అక్కడికేవచ్చి కూర్చుంటున్నాడాయన ఈమధ్య

మొదట ఆ పిల్లల గోల చూసి ఛీఛీ కాకిగోల అని విసుక్కున్నాడు ఛీ! పిశాచపు పిల్లలు! అలగా జనం! అని తిట్టుకున్నాడు కాని అదీ అలవాటైపోయింది

పార్కుకి దగ్గరగానే ఒక కాన్వెంట్ వుంది ఎప్పుడూ పార్కుకి రాని ఆ కాన్వెంట్ పిల్లలు నలుగురు ఆ రోజెందుకో అక్కడికి వచ్చారు

జారుడుబల్ల మీద నుంచి జారుతున్న పిల్లల్ని చూస్తూ కాసేపు నిల్చున్నారు వాళ్ళు అందంగా, ఆరోగ్యంగా మిసమిసలాడుతూ దిగివచ్చిన పిల్ల దేవతల్లాగ వున్నారు చెదరని క్రాప్, మడత నలగని యూనిఫాం

అందులో ఒకడు వంగి బూట్లకు పట్టిన దుమ్మని గుడ్డతో తుడుచుకుంటున్నాడు అతని షర్ట్‌కి బాడ్జి వుంది అంటే లీడర్ అన్నమాట! వాళ్ళంతా స్కూలు బాక్సులు కిందికి దించి ఆట చూస్తున్నారు కాని ఆ మురికి పిల్లల పట్ల అసహ్యం వాళ్ళ ముఖాల్లో ప్రతిఫలిస్తోంది

కాసేపు చూసి 'ఏయ్!' 'మేం ఆడుకోవాలి! మీరు మరో చోటుకి పొండి' అన్నాడు లీడరు సాధికారికంగా

మురికి పిల్లలు ఆట ఆపి గుంపుగా నిలబడిపోయారు వాళ్ళకి అతని అధికారం నచ్చలేదు చూస్తుండగానే వాళ్ళలో ఒకడు లీడర్‌లాగ ముందుకొచ్చి – అంతే అధికారంతో అన్నాడు "కావాలంటే మీరూ మాతోబాటు ఆడుకోండి! అంతేగాని మేం యిక్కడనుంచి వెళ్ళేదిలేదు

వాడు అంత ఖచ్చితంగా చెప్పేసరికి కాన్వెంట్ పిల్లలకు కోపం వచ్చేసింది 'సన్ ఆఫ్ ఎ బిచ్! బాస్టార్డ్! పిస్ ఎట్ హిస్ ఫేస్" అని గొణుక్కున్నారు

వాళ్ళు తమని తిడుతున్నారని గ్రహించిన మురికిపిల్లలు కూడా తెలుగు పంచాంగం' విప్పారు

పరిస్థితి విషమిస్తున్నట్టు గ్రహించిన మురికి లీడర్ తనవాళ్ళని ఆడుకోమని చెప్పి కాన్వెంట్ లీడర్ వైపు తిరిగి 'ఆడుకుంటే మాతో కలిసి ఆడుకోండి లేకపోతే మీరే పొండి' అన్నాడు దర్పంగా

కాన్వెంట్ పిల్లలు కాసేపు తర్జనభర్జనపడి వెనకంజ వేసారు భూషణం వాళ్ళని పిలిచి తన ప్రక్కన కూర్చోబెట్టుకున్నాడు

మింగడానికి మెతుకులేని వెధవలకు ఎంత పొగరు! వాళ్ళ బాబుసొమ్ములాగ! పంది వెధవలు!" సీటుగా కూర్చుని కసిగా అన్నాడొకడు

కాన్వెంట్ పిల్లలంటే అందరికీ ముద్దే లాలిస్తారు, పొగుడుతారు, గౌరవిస్తారు అలాంటిది ఒక వెధవ తమ స్థాయిని గౌరవించకుండా పొమ్మంటాడా?! అని వాళ్ళ గుండెలు కుతకుత వుడికిపోతున్నాయి.



'వాళ్ళని తన్ని తగిలెయ్యలేకపోయారా?" నవ్వుతూ అడిగాడు భూషణం.

"తన్నేసేవాళ్ళమే .. , కాని వాళ్ళు తిరగబడితే . బట్టలు మాసిపోతాయని . అని నసిగాడు ఒకబ్బాయి

కాసేపు తిట్టుకుని ... తర్వాత కబుర్లలో పడ్డారు

ఇంత చిన్న పిల్లలు అంత చక్కగా ఇంగ్లీషులో మాట్లాడతోంటే చూడడానికి ముచ్చటగా వుంటుంది. ఎమ్మేలు కూడా చకచక యింగ్లీషు మాట్లాడలేని రోజులివి. ఆ రోజుల్లో – పదిహేనేళ్ళ క్రితం – కాన్వెంట్‌లో ఆరోక్లాసు చదువుతున్న కొడుకు రోహిత్ – గలగలా యింగ్లీషు మాట్లాడుతోంటే విని మురిసిపోయినవాడే – భూషణం

కాని యిప్పు డీ పిల్లలు యింగ్లీషు విని ఆయన మనసు మురిసిపోలేదు! మూలిగింది!

పిల్లల సంభాషణ అటుతిరిగి, యిటుతిరిగి బడి పంతుళ్ళమీదకు మళ్ళింది

కాన్వెంట్ టీచర్స్ దర్జాగా, ఠీవిగా వుంటారట వాళ్ళ కన్నీ తెలుసట కాని మునిసిపల్ బడి పంతుళ్ళు బెగ్గర్స్ లాగ వుంటారట. అసలు పాఠాలు చెప్పరట

వాళ్ళ కేమైనా తెలిస్తే కదా, చెప్పడానికి!

మా పక్కింటి పంతులు – సన్నాఫ్ ఎ బిచ్ – వాడికి ఫీవర్ స్పెల్లింగ్ రాదు!"

"మన ప్రక్కనున్న ముసలోడు కూడా బడి పంతులేకాబోలు! మెల్లగా మాట్లాడు!

పిల్లలు భూషణం వైపు చూసారు అనుమానంగా. ఆయన నిర్జీవంగా నవ్వేసి డోంట్‌వర్రీ! ఐయామ్ నాటె టీచర్! గో ఆన్' అన్నాడు

వాళ్ళు గలగలా నవ్వేశారు

'విద్య యొసగును వినయంబు, వినయంబు వలన పాత్రత. ." చిన్నప్పుడు నేర్చుకున్న సూక్తి జ్ఞాపకం వచ్చి విరక్తిగా నవ్వుకున్నాడు భూషణం

కబుర్లు చెప్పుకుని కాన్వెంట్ పిల్లలు వెళ్ళిపోయాక మురికి పిల్లలు ఆట చాలించి భూషణం వద్దకు వచ్చారు వాళ్ళకి తన ప్రక్కన చోటు యివ్వాలనిపించలేదు భూషణానికి. అయినా వాళ్ళు వచ్చి కూర్చున్నారు. గుండెల్లో పొంగుకు వచ్చిన అసహ్యాన్ని అణచుకుని భూషణం లీడర్‌ని అడిగాడు "రోజూ మీరే ఆడుకుంటున్నారు కదా! ఈ ఒక్కసారి వాళ్ళని ఆడుకోనిస్తేనేం?'

వాళ్ళంతా గుర్రుగా ఆయనవైపు చూశారు

'మాతో ఆడుకోమంటే వాళ్ళ కెందుకంత నిక్కు"

"వాళ్ళ గొప్పేమిటి?"

"వాళ్ళకి డబ్బుంది కాబట్టి మంచి బట్టలేసుకుని

'మంచి స్కూలు కెళుతున్నారు. మాకు డబ్బుంటే మేమూ అలాగే వుండేవాళ్ళం "

"లంచాలు కొట్టి సంపాదించిన డబ్బురా అది!"

పిల్ల పిడుగులు దడదడ వడగళ్ళవాన కురిపించేశారు! భూషణం తల తిరిగిపోయింది వాళ్ళు చెప్పిందతా నిజమే!

"కొత్త గోడలు లేస్తున్నాయ్!"

ఎవరో అంటున్నట్లు వినిపించి అటు చూశాడు భూషణం

సుబ్బారావు!

అతడూ, భూషణం – ఒకే ఊళ్ళో, ఒకే ఆఫీసులో చాలాకాలం పనిచేశారు ఇద్దరి హోదాల్లో ఒకే ఒక మెట్టు తేడా సుబ్బారావు రికార్డ్ అసిస్టెంట్‌గా వున్నప్పుడు – భూషణం ఎల్‌డీసీ

భూషణం యూడీసీ కాగానే సుబ్బారావు ఎల్‌డీసీ అయాడు

భూషణం సూపరింటెండెంట్‌గా మరో ఊరు వెళ్ళిపోగానే సుబ్బారావు యూడీసీ అయాడు ఇద్దరూ రెండేళ్ళ క్రితమే రిటైర్ అయారు చివరి వరకూ ఒక మెట్టు తేడా అలాగే వుండిపోయింది!

ఇప్పుడు హఠాత్తుగా సుబ్బారావు యిలా ప్రత్యక్షం అయేసరికి భూషణం కాస్త సంతోషించినా, మరేదో భావం ఆ సంతోషాన్ని మింగేసింది ముఖం ముడుచుకుపోయింది

కొత్త అయన్ని చూసి పిల్లలు బెంచి ఖాళీచేసి వెళ్ళిపోయారు

ఉద్యోగంచేసే రోజుల్లో – సార్ – అంటూ ఎదురుగా నిల్చునే సుబ్బారా విప్పుడు భూషణం ప్రక్కనే కూర్చుని –

ఐదేళ్ళయింది కాబోలు మనం కలుసుకుని! జ్ఞాపకం వున్నానా? అని అడిగాడు

లేకేం?' అన్నాడు భూషణం పొడిగా

మన దేశంలో వున్నన్ని అడ్డుగోడలు మరే దేశంలోనూ వుండవు! కులాల మధ్య అడ్డుగోడలు – మతాలమధ్య అడ్డుగోడలు, కలవారి చుట్టూ గోడలు – చదువుకున్న వారి చుట్టూ మరెన్నో గోడలు – అవి చాలనట్టు యిప్పుడు కాన్వెంట్ పిల్లల చుట్టూ కొత్తగోడలు! నిజం చెప్పాలంటే ఈ కొత్తగోడల్ని మనమే – సో కాల్డ్ మేధావి వర్గమే – కాంక్రీటుతో దిట్టంగా కట్టి ఎప్పటికప్పుడు గట్టిపరుస్తున్నాం" ఆవేశంగా అన్న సుబ్బారావు–

ఆయన ముఖంలోని చిరాకు గ్రహించి చటుక్కున లేచాడు

"మీకంటే ఒక మెట్టు కిందివాణ్ని! మీ ప్రక్కన కూర్చున్నందుకు మీకు కోపం వచ్చినట్టుంది రిటైర్ అయాక అంతా సమానమే అనుకుని పొరపడ్డాను! సారీ!"

అనేసి వెనక్కి చూడకుండా చకచకా వెళ్ళిపోయాడు

దటీస్ సుబ్బారావ్!

అతని తీరే అంత ఏమీ మారలేదు

వెళ్ళిపోతున్న అతని వైపే చూస్తూ ఆఫీసు రోజుల్లోకి జారిపోయాడు భూషణం

సుబ్బారావుకి రూల్స్ అన్నీ తెలుసు. లంచం మింగి రూల్‌కి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునే ఆఫీసర్లకు అత డొక కొరకరాని కొయ్య మింగుడు పడని పచ్చి వెలక్కాయ!

అనేక సందర్భాలలో భూషణంతో కూడా ఘర్షణ పెంచుకున్నాడు

అయితే అతను పని పెండింగ్ వుంచడు నీటుగా చేసుకుపోతాడు అందుకని అతని మీద చర్య తీసుకుందామన్నా కుదరక – నూరిన కారాలూ, మిరియాలూ దిగమింగి వూరుకునేవారు ఆఫీసర్లు

ఈ సమాజంలో ఏ స్థాయి వుద్యోగి ఆ స్థాయివాడితోనే క్లోజ్‌గా వుంటాడుగాని కిందిస్థాయివాడితో కలవడు

సుబ్బారావు మాత్రం అలా కాదు అందరితో కలిసేవాడు అరమరికలు లేకుండా అందరితో ఆప్యాయంగా మాట్లాడేవాడు

తను ఒక్కడే బాగుపడి మేడ కట్టుకోడాన్కి వుపయోగపడేది నిజంగా చదువు కాదు, స్వార్థం!

తను బాగుపడి తనతోబాటు నలుగురినీ ముందుకు తీసుకుపోవడాన్కి వుపయోగపడేదే నిజమైన చదువు!

చదువు – మనుషుల్ని కలపాలి మనసుల మధ్య మమతల వంతెన వేయాలి

వడదెబ్బకి విరుగుడు

వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండటానికి సేవించ వలసిన వాటిలో సర్వోత్తమ మైంది వడపప్పు–పానకం

పెసల పప్పులు నీళ్ళలో నానబోసి, మెత్తబడిన తర్వాత వడబోసి వాడడం వలన దీనికి వడపప్పు అని పేరేర్పడి యుండవచ్చును. బెల్లాన్ని నీళ్ళతో కలిపితే పానక మౌతుంది ఇవి రెండూ గూడా వడ దెబ్బ తగల కుండా ఉండడానికీ, శరీరంలో వేడి తగ్గడానికీ ఉత్తమ సాధనాలు పెసలలో పచ్చగా ఉండే పెసర పప్పైతే మరీ శ్రేష్ఠమైంది ఈ వడపప్పులో పచ్చి కొబ్బరి తురుము, కొంచెం పంచదార గూడా కలిపితే చక్కటి చలవ చేసే ఆహార పదార్థ మౌతుంది పుష్టికర మైన ఆహారం గూడాను

పానకాన్ని గూడా పాత బెల్లంతో తయారు చేసుకొన్నట్లయితే చాలా మంచిది

నీరు మజ్జిగ కూడా– పెరుగును చిలికి వెన్నను తీయకుండా– నీరులో కలిపి తయారు చేసిం దైతేనే మంచి చలవ చేసే పానీయ మౌతుంది వెన్నను తీసేస్తే ఆ మజ్జిగకు చలవ చేసే గుణం ఉండదు

మండే ఎండల్లోనే మామిడికాయలు వస్తాయి వీటిని ఉప్పు, మిరప్పొడి కలిపి తింటే మహా రుచిగానే యుంటుంది– ఇంకా ఇంకా తినాలి అనిపిస్తుంది గానీ దీన్ని తినడం నిప్పును తినడమే ఔతుంది

అదే పులుపు వాసన గూడా లేని బాగా పండిన మామిడిపండైతే చలవ చేస్తుంది బంగినపల్లి లాంటి మేలు జాతి పండ్లైతే మరీ మంచివి

భోజనంలో గూడా కందిపప్పుకు బదులు పెసర పప్పుతో తయారైన వంటకాలను వాడడం మంచిది

పాలు, నెయ్యి, పంచదార, అరటి పండ్లు పనస తొనలు, ద్రాక్షపండ్లు (ఎండు ద్రాక్ష మరీ మంచిది), ఖర్జూరపు పండ్లు, ఖర్జూరపు కాయలు, పుచ్చకాయ, దోసపండ్లు, సపోటా పండ్లు, కర్బూజా పండ్లు, దానిమ్మపండ్లు వీనిని గూడా విరివిగా వాడుతుంటే వేసవితాపం నుండి తేలికగా తప్పించుకో వచ్చు

తరవాణి లేక చద్దినీళ్ళు కూడా గ్రీష్మతాపాన్ని హరించడానికి బీదలకు అందుబాటులో ఉండే



సాటిలేని పానీయ మౌతుంది

పైవేవీ సమకూర్చుకోలేని వారు ద్రాక్షాది చూర్ణం, యష్టీ చూర్ణం ఈ రెండింటిని సమంగా కలిపి ఉంచుకుని 2–4 గ్రా పొడిని గ్లాసు కాచినపాలలో కలిపి రెండు పూటలా సేవించ వచ్చును ఇవి "ఇంప్ కాప్స్ లో దొరుకుతాయి

ఆయుర్వేద శిరోమణి, రాజరాజేశ్వర శర్మ

కొత్తగోడలు లేస్తున్నాయ్

కాని యిప్పుడు జరుగుతున్నదేమిటి?

విద్యావంతులు తమ బాగు తాము చూసుకుంటున్నారు. అలగాజనం నుండి దూరంగా పారిపోతున్నారు. వాళ్ళని అసహ్యించుకుంటున్నారు. 'ఈనాటి చదువులు మనుష్యుల్ని దూరం చేస్తున్నాయి! కాన్వెంట్ చదువులు మరీనూ

అలా వుంటాయి అతని భావాలు

అందుకని అతనిమీద నక్సలైట్ అని ముద్రవేసి వేధించడాన్కి ప్రయత్నాలూ జరిగాయి కాని ఫలించలేదు

కాన్వెంట్ చదువులు అందంగా తిట్టుకోడాన్కి తప్ప మరెందుకూ పనికిరావని అతని అమూల్య అభిప్రాయం

భూషణం దంపతులు తమ అబ్బాయి రోహిత్‌ని



కాన్వెంట్‌లో చేర్పించి మమ్మీ, డాడీ అని పిలిపించుకునే అదృష్టానికి నోచుకుంటే – సుబ్బారావు దంపతులు తమ అబ్బాయి వెంకట్రావుని మునిసిపల్ స్కూలులోనే చేర్పించి కేవలం అమ్మ, నాన్నలుగానే వుండిపోయారు!

అయితే తమాషా ఏమంటే –

పదోక్లాసు పరీక్షల్లో – రాష్ట్రం మొత్తంమిద వెంకట్రావుకి ఎనిమిదో రాంక్ వస్తే – రోహిత్ పేరు మొదటి పది రాంక్‌లలో ఎక్కడాలేదు!

ఎక్కడో ఘోరమైన అన్యాయం జరిగిపోయినట్టు బాధపడిపోయాడు భూషణం

అయితే ఆ తర్వాత ఇంటర్, ఎంట్రన్స్ పరీక్షల్లో కూడా రోహిత్ వెంకట్రావు కంటె వెనకబడిపోయాడు

సుబ్బారావుకి లాగే దేవుడిక్కూడా కాన్వెంట్ కుర్రాళ్ళంటే పడదుకాబోలు!

వెంకట్రావు ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో సీటు సులభంగానే సంపాదించుకుంటే రోహిత్ – డొనేషన్ మెడికల్‌కాలేజీలో చేరాడు!

* * *

ఒక్కసారిగా గుప్పుమన్న లిట్రిన్ – భూషణాన్ని ఈ లోకంలో పడేసింది

టైమ్ చూసుకున్నాడు . ఏడున్నర!

చటుక్కున లేచి యింటికి బయలుదేరాడు భూషణం

రెండంతస్తుల మేడలో – కింద నర్సింగ్‌హోం, పైన కాపురం ప్రక్క మెట్లమిదుగా పైకి వెళ్ళాడు భూషణం కోడలు లేదుకాబోలు తాళం పెట్టివుంది కిందకు దిగి నర్సింగ్‌హోంలోకి వెళ్ళాడు

రోహిత్ ఒక్కడే వున్నాడు పేషంట్ లెవరూలేరు

తండ్రిని చూస్తూనే టేబుల్ మీదున్న తాళంచెవి తీసి యిచ్చాడు రోహిత్

కొడుకు మాట్లాడలేదు తండ్రీ మాట్లాడలేదు

నీరసంగా మెట్లెక్కి తాళం తీసి భారంగా లోనికి వెళ్ళాడు భూషణం ఈమద్య యింటిలో అడుగుపెడితేచాలు – గట్టునపడ్డ చేపలాగ విలవిలలాడిపోతోంది ఆయిన మనసు

రెండేళ్ళ క్రితమే భార్య చనిపోయింది లక్ష రూపాయల కట్నం తెచ్చిన కోడలు ఆయనతో లక్షణంగా మాట్లాడదు కొడుకు అంతంతమాత్రమే రోజుకి నాలుగు ముక్కలు మాట్లాడితే – అదే గొప్ప!

అంత యింటిలో భూషణం ఒంటరివాడు!

ఇంటి పరిస్థితి – అదో విచిత్రం!

ప్రభుత్వ ఉద్యోగంకోసం కొంతకాలం ఎదురుచూసి, లక్ష రూపాయిలు లోన్ తసుకుని ప్రైవేటు ప్రాక్టీసు ప్రారంభించాడు రోహిత్

అందమైన పరిసరాల్లో ఖరీదైన గాలివీల్చుతూ చదువుకున్న రోహిత్‌కి అందమైన ఖరీదైన మనుషులతోనే ఆనందంగా హాయిగా వుంటుంది కాని అతనికి అందమైన ఖరీదైన పేషంట్‌లు దొరకనేలేదు అతనివద్దకు వచ్చేవాళ్ళంతా బీదా బిక్కీ టీచర్లు, గుమాస్తాలూ!

అలాంటివాళ్ళతో మాట్లాడ్డమే చిరాకు అతనికి

ఆత్మీయంగా మాట్లాడని డాక్టర్ వద్ద కెవరొస్తారు?

అతని ప్రాక్టీస ఎదుగూబొదుగూ లేకుండా అలాగే వుండిపోయింది ఇంటి అద్దె లోన్ బాపతు వడ్డీ చెల్లించేసరికే తలప్రాణం తోకకి వస్తోంది

విద్యార్థిగా జేజేలు అందుకున్న అతనికి డాక్టర్‌గా ఊరు, పేరూలేదు!! ఎంత బాధాకరం!

ఆ బాధతో అతడు భార్యతో కూడా మాట్లాడ్డం తగ్గించేశాడు

మరో అరగంట గడివాక – రోహిత్ నర్సింగ్‌హోం మూసేసి మేడమీదకు వచ్చాడు.

తండ్రి వడ్డించాడు

ఇద్దరూ మౌనంగా భోజనం చేశారు

ఆ రాత్రి భూషణానికి నిద్రపట్టలేదు

ఇంటిలో వున్నది ముగ్గురే అయినా ఎవరికీ ఆనందంలేదు ఉత్సాహంలేదు మౌనరాజ్యంలో శాపగ్రస్తుల్లాగ దినాలు దొర్లించేస్తున్నారు

జీవితం ఎందు కిలా మారింది? ఎందుకు? తన బాధ్యత ఎంత?

రాత్రంతా అవే ఆలోచనలు ఆయనకు

* * *

మర్నాడు సాయంకాలం –

పార్కులో సుబ్బారావు కనిపించగానే ఆత్మీయంగా ఆహ్వానించి తన ప్రక్కన కూర్చోబెట్టుకున్నాడు భూషణం

పిల్లలు మామూలుగానే గోలగా జారుడుబల్ల వద్ద ఆడుకుంటున్నారు కాని యిప్పు డాయన కా గోల కాకిగోల లాగ లేదు

తన కష్టసుఖాలు చాలా ఫ్రీగా సుబ్బారావుకి చెప్పుకున్నాడు

అంతా విని, దీర్ఘంగా నిట్టూర్చి 'ఒకవిధంగా తప్పు మిదే భూషణంగారూ!' అన్నాడు సుబ్బారావు

"నాదా?"

'మీది! మీలాంటి పెద్దలది!' అని మాటలు పేర్చుకుంటున్నవాడిలా కాసేపు ఆగి –

నేను మీ కంటె ఒక మెట్టు కిందివాడ్ని అందుకని నేను చేతులుకట్టుకొని మీ ఎదుట నిలబడాలని మీ వుద్దేశం రిటైర్ అయిన తర్వాత కూడా మీ కా బావం పోలేదు సంఘం ఏడంతస్తుల మేడ లాంటిది భూషణంగారూ! మీ తలి దండ్రులు మీకు మూడో అంతస్తు యిచ్చారు మీ చూపు ఎప్పుడూ పై అంతస్తులమీదనే కాని కింది అంతస్తులు మీకు కనిపించవు కనిపించినా – కిందివాళ్ళతో మీరు కలవలేరు కాన్వెంట్‌లమీద నా విమర్శ ఒక్కటే

అక్కడ వాళ్ళందరిదీ ఒకే స్థాయి ఒకే అంతస్తులో చిక్కుకుంటారు వాళ్ళు వాళ్ళ చూపూ పైకే వుంటుంది కింది అంతస్తులున్నాయనిగాని, అక్కడున్నదీ మనుషులే అనిగానీ వాళ్ళకు తెలియదు అత్యున్నత అధికారితో తడబడకుండా మాట్లాడ్డం ఎంత అవసరమో, అట్టడుగు మనిషితో ఆప్యాయంగా మాట్లాడ్డమూ అంతే అవసరం భారత ప్రదమపౌరుడితోనూ, అధమ పౌరుడితోనూ ఒకేవిదంగా మాట్లాడ్డం నేర్పేదే ఉత్తమవిద్య! అదే ఉత్తమ వ్యక్తిత్వం! పాఠశాలలు కానీ, కాన్వెంట్‌లు కానీ – పిల్లలకు చదువు చెబుతున్నాయిగాని – వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దలేకపోతున్నాయి ఆ పనిని – కనీసం యింటిలో తలిదండ్రులైనా చేయాలి కాని వాళ్ళా పని చేయరు కాన్వెంట్‌కి పంపుతున్నాంకదా, వాళ్ళే అంతా చూసుకుంటారు – అనుకుంటారు మూడో అంతస్తులో పెరిగిన మీరు కొడుకుని నాలుగో అంతస్తులో పెంచారు! నాలుగో అంతస్తు కోడల్ని తెచ్చుకున్నారు మీకు కింది అంతస్తులు కనిపించనట్లే – వాళ్ళకి మీ రున్న మూడో అంతస్తు కనిపించకపోవడం సహజమే కదా!

సుదీర్ఘ ఉపన్యాసం యిచ్చి అలసిపోయినట్టు ఆగిపోయాడు సుబ్బారావు గుండెనిండా గాలి పీల్చుకుని చుట్టూ చూశాడు

భూషణం గుండె గదులు తెరుచుకొని లోనికి వెలుగు ప్రసరించినట్లు అయింది ఆలోచిస్తూ గంభీరంగా వుండిపోయాడు

ఈసారి మళ్ళీ కాన్వెంట్ పిల్లలొచ్చారు – జారుడు బల్ల వద్దకు

మళ్ళీ వాదోపవాదాలు

సుబ్బారావు చూస్తూ వూరుకోలేదు వాళ్ళవద్దకు వెళ్ళి సర్ది చెప్పాడు వాళ్ళేమీ మాట్లాడలేదుగాని ముఖాలు మాత్రం గంభీరంగా పెట్టుకున్నారు

సుబ్బారావు చటుక్కున నిచ్చెన ఎక్కి బల్లమీదగా జారిపడ్డాడు కాలు బెణికిందికాబోలు – కుంటుతున్నాడు

పిల్లలంతా ఘొల్లున నవ్వేశారు

అంతే సుబ్బారావు కుంటి నటన మానేసి రిఫరీ అయి కూర్చున్నాడు పిల్లలందర్నీ లైన్‌లో నిలబెట్టి తను పిలిచినవారు మాత్రమే వచ్చి జారమని ఆదేశించాడు

తరతమ భేదాల్ని మరపించే మహత్తు ఆటల్లోవుంది

కొద్దిసేపు సుబ్బారావు ఆధ్వర్యంలో ఆడుకున్న పిల్లలు తర్వాత విభేదాలు విస్మరించి అంతా కలిసి హాయిగా ఆడుకుంటూవుంటే –

సుబ్బారావు నెమ్మదిగా జారుకుని భూషణం వద్దకు వచ్చేశాడు

అడ్డుగోడల్ని కూలగొట్టడమే మన కర్తవ్యం అన్నాడు చిన్నగా నవ్వేస్తూ □

ఆటోమేటిక్ చేతిగడియారం

హెచ్.ఎం.టి ధర రు. 250 మాత్రమే

21 జెవెల్ హెచ్. ఎం. టి ఆటోమేటిక్ చేతిగడియారం చైన్‌తో మరియు 7సంవత్సరముల గ్యారంటీతో సహా కేవలం రు. 25లకు మాత్రమే లభించును. పోస్టల్ మరియు పేకింగ్ ఛార్జీలు అదనం.

Sharwan Trading Co [P A]

P. O. LALBIGHA [NAWADAH]